నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 20, మార్చి 2024 పేజీలు: 04




# మరోసారి మానుకోట

# బలరాముడిదే..

## ఇందిరమ్మ కుటుంబానికి విధేయుడు..
## సీఎం రేవంత్‌రెడ్డికి నమ్మకస్తుడు..



- అధికారం లేకున్నా కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా..
- గిరిజన పుత్రుల నియోజకవర్గం మెజార్టీగా నాలుగోసారి లోకసభ సభ్యుడిగా పోరిక బలరామ్ నాయక్

మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 19:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన అనంతరం మొదటి సారి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కావడంతో రెట్టింపు ఉత్సహంతో పార్టీ మరింత ముందుకు సాగుతుంది. ఇందిరమ్మ రాజ్యం మళ్లీ తీసుక వచ్చుటలో భాగంగా ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. అయితే ఎంపీ టికెట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాడు సీఎం రేవంత్‌రెడ్డి. ఎవరికి టికెట్ గెలుస్తారోననే విషయాన్ని పరిశీలన అనంతరం పేర్లను ప్రకటించి నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ విధేయుడు, సీఎం రేవంత్‌రెడ్డికి నమ్మకస్తుడైన బలరాం నాయక్ పేరును పరిశీలనలో పెట్టగా ఎన్నికల కమిటీ అన్ని విధాలుగా ఫిల్టర్ చేసిన అనంతరం బలరాం నాయక్ ప్రకటించినట్లు తెలుస్తోంది. మిగతా 2లో..

## మాచారంలో ముగిసిన ఉచిత
# కంటి వైద్య శిబిరం

- 10రోజుల పాటు 1,800 మంది పైచిలుకు కంటి పరీక్షల హాజరైన ప్రజలు
- 182 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం...
- పేదోని జీవితాలకు ఉచిత కంటి వైద్య కార్యక్రమం
- అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి

2లో..



## ఇటుక బట్టి కార్మికుల పిల్లల
# జీవితాల్లో వెలుగులు

### పని ప్రదేశంలో శిశుసంరక్షణ కేంద్రం ప్రారంభించిన ఎస్పీ రక్షిత కే.మూర్తి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్-జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి:

**ఇటుక బట్టి కార్మికుల** పిల్లల జీవితాల్లో జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి వెలుగులు నింపే ప్రయత్నం మొదలుపెట్టారు. జిల్లా కేంద్రం శివారులోని మెట్ పల్లి దగ్గర ఇటుక బట్టీల కార్మికుల పిల్లలకు పోషకాహారంతో పాటు విద్యను అందించేందుకు జిల్లా ఎస్పీ వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టారు. ఎయిడ్ ఎట్ యాక్షన్ అనే స్వచ్ఛంద సంస్థతో పాటు చైల్డ్ డెవలప్మెంట్ సంస్థతో కలిసి ఇటుక మిగతా 2లో..



# మరోసారి మానుకోట బలరాముడిదే..



(మొదటిపేజీ తరువాయి..)

జహీరాబాద్ నుండి సురేష్ కుమార్ షెట్కార్ , నల్గొండ నుండి కుందూరు రఘువీర్ రెడ్డి, మహబూబ్‌నగర్ నుండి చల్లా వంశీచంద్‌రెడ్డి, మహబూబాబాద్ (ఎస్టీ) నియోజక వర్గం నుండి పోరిక బలరాంనాయక్ పేర్లను అధిష్టానం ప్రకటించింది.

పోరిక బలరామ్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు.ఇందిరా గాంధీఎస్సీ,ఎస్టీల జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప నేత గౌరవించిన బలరామ్‌నాయక్ 2009 పార్టీలో చేరారు. అంతేకాకుండ పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజనతో ఆవిర్భవించిన మహబూబాబాద్ ఎస్టీ రిజర్వుడ్ పార్లమెంటరీ స్థానం నుంచి తొలిసారి కాంగ్రెస్ తరుపున పోటీచేసి సమీప మహాకూటమి సీపీఐ అభ్యర్థి కుంజా శ్రీనివాస్ రావుపై 68,957 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.పార్లమెంట్ లేబర్ కమిటీలో సభ్యుడిగా, బొగ్గు,విమాన యానశాఖ, రైల్వేశాఖ కన్వెన్షన్ కమిటీ సభ్యుడిగా కొనసాగారు.

మంత్రివర్గ విస్తరణలో భాగంగా సామాజికవర్గ సమీకరణల నేపథ్యంలో అదృష్టం కలిసి వచ్చి ఆయనకు కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయ మంత్రి లభించింది. బలరాంనాయక్ ములుగు జిల్లాని మదనపల్లె గ్రామానికి చెందిన నిరుపేద దంపతుల్కైన పోరిక లక్ష్మీబాయి-లచ్చునాయక్ లకు నాలుగో సంతానం. 1964 జూన్06 బలరాంనాయక్ జన్మించాడు. హైదరాబాద్‌లో ఏపీఎస్పీ పోలీస్ ఉద్యోగంలో పని చేశారు.తర్వాత సెక్రటేరియట్ టెలికామ్ ఉద్యోగిగా చేరారు. మరోపక్క ఆలిండియా బంజారా సేవక్ సమాజ్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు.2014, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహబూబాబాద్ నుంచి కాంగ్రెస్ తరుపున పోటీ చేసి పరాజయం పాలయ్యారు. మరోమారు అక్కడి నుంచే ఎంపీగా పోటీచేసి, ఓటమిని చవిచూశారు.అయితే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ కోసం ప్రయత్నాలు చేసిన అధిష్టానం తిరిగి పోరిక బలరాంనాయక్ టికెట్ ఖరారు చేసింది. ఈనెల 7వ తేదీన సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశమై 8 రాష్ట్రాల నుంచి ఎంపీ అభ్యర్థులను ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 ఎంపీ స్థానాలు ఉండగా, తొలి జాబితాలో నలుగురు అభ్యర్థులను ఖరారు చేసింది. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికా ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ నేత సోనియాగాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ నాయకత్వంలో పార్టీ కేంద్రఎన్నికల కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

## మాచారంలో ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, మార్చి 19:**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచా రంలో ఈనెల 8వ తేదీ నుండి నేటి వరకు అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధి నేత జలంధర్ రెడ్డి బ్రద ర్స్ ఆధ్వర్యంలో శంకర నేత్రాల య ప్రోగ్రాం చెన్నై వారి సం యుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి శాస్త్ర చికిత్స కార్యక్రమం గత పది రోజుల నుండి కొనసాగడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ఉమ్మడి అమ్రాబాద్ మండలంతో పాటు అచ్చంపేట నియోజ కవర్గం నుండి 18 కుందల మంది హాజరయ్యారని శంకర నేత్రాలయ వైద్య బృందం అరుణ్ కుమార్ తెలిపారు. పది రోజులపాటు నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి 1193 మంది కి స్కానింగ్ టెస్టులు చేయడం జరిగింది. 182 మందికి కంటి పుర శాస్త్ర చికిత్సల ఆపరేషన్ చేశారు. మంగళవారం రోజుకు ఉచిత కంటి శాస్త్ర చికిత్స కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. కంటి చూపుతో బాధపడుతున్న వారికి నా వంతు సహాయంగా నలుగురికి అయిన కంటిచూపు అందే విధంగా కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా నేను మాచారంలో జన్మించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వంతు సహకారంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ పదిమందికి ఉపయోగపడే విధంగా ముందుంటారని మరోసారి గ్రామస్తులకు ప్రజలకు భరోసా కల్పించాడు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, శంకర నేత్రాలయ డైరెక్టర్ అరుణ్ కుమార్, వైద్య బృందం, టెక్నీషియన్స్, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇటుక బట్టి కార్మికుల పిల్లల జీవితాల్లో వెలుగులు




(మొదటిపేజీ తరువాయి..)

బట్టీలు తయారు చేసే పని ప్రదేశంలో అంగన్వాడి సెంటర్ లాంటి ఓ మోడల్ శిశు సంరక్షణ కేంద్రాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బాల కార్మికుల నిర్మూలన కోసం ఆపరేషన్ ముస్కాన్ పేరిట చర్యలు చేపట్టినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి బ్రతుకుతెరువు నిమిత్తం ఇటుక బట్టి కార్మికులు తమ పిల్లలను వెంట తెచ్చుకొని చదువుకు దూరం చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల వారికి భాష కూడా అవరోధం కావడం వల్ల వారి పిల్లలను చదువుకు దూరం చేస్తున్నారని అలాంటి సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించి సుమారు 49 మంది పిల్లలను గుర్తించినట్లు ఆమె తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు శిశు సంరక్షణ కేంద్రంలో టీచర్ ను నియమించి పలక, బలపం, యూనిఫాం, పోషకాహారం ఇస్తూ మంచి క్రమశిక్షణను నేర్పేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలిపారు. ఆరు సంవత్సరాలు పైబడిన చిన్నారులకు సమీప పాఠశాలల్లో విద్యను అందించేలా చొరవ తీసుకుంటామని ఆమె చెప్పారు. పేద పిల్లలకు శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగేలా కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎయిడ్ ఎట్ యాక్షన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సురేష్ సిడిపిఓ కృష్ణ చైతన్య డిఎస్పి వెంకటేశ్వరరావు సిఐ నాగభూషణ రావు ఆత్మకూరు సిఐ శివకుమార్ పట్టణ ఎస్సై జయన్న రెండవ ఎస్ఐ రామరాజు ఎస్సైఅంజాద్ షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.



# దళిత జర్నలిస్టు ఫోరం డైరీ అదుర్స్






**ఉన్నత అధికారులతో దళిత జర్నలిస్టు ఫోరం డైరీ ఆవిష్కరణ**

**దళిత జర్నలిస్టులు ఎడిటర్లుగా ఎదగాలి**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** దళిత జర్నలిస్టు ఫోరం 2024 సంవత్సరం డైరీని సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ సూపర్డెంట్ రాజారావు, ఈస్ట్ జోన్ ఏసిపి జగన్, సిఐల చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ చేయడం జరిగిందని, దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నత అధికారుల చేతుల మీదుగా, డైరీ ఆవిష్కరించడం జరిగిందని వారు అన్నారు. అదేవిధంగా ఓయూ, చిలకలగూడ ఇన్స్పెక్టర్ ల చేతుల మీదుగా రిలీజ్ చేసినట్లు వారు తెలిపారు. డైరీ ఆవిష్కరించిన ముఖ్యులు మాట్లాడుతూ... దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డైరీ రూపొందించినందుకు, రాష్ట్ర కమిటీ, మరియు జిల్లా కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తాం



**కాంగ్రెస్ ప్రభుత్వం 20 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది**

**ఎన్నికల తర్వాత పనులు ప్రారంభిస్తాం**

**- గాంధీ హాస్పిటల్ సూపరిడెంట్ రాజారావు**




**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ కి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, సూపర్ డెంట్ రాజారావు తెలిపారు. గాంధీ హాస్పిటల్ లో వసతులు ఎలా ఉన్నాయి అని ఫోకస్ న్యూస్ రిపోర్టర్ అడిగారు. రాజారావు మాట్లాడుతూ... గాంధీ హాస్పిటల్ లో మొత్తం 700 బాత్ రూమ్ లు ఉండగా, సుమారుగా 300 బాత్రూములు డ్రైనేజీ సమస్యతో ప్రజలకు ఇబ్బంది అవుతుందని, గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికి నివేదికలు పంపమని, 4.16 కోట్లు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసిందని, ఎన్నికల కోడ్ ద్వారా టెండర్ ఆగిపోయినట్లు వారు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ గాంధీ హాస్పిటల్ అభివృద్ధి కోసం 20 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, మరియు పార్లమెంట్ ఎన్నికల కోడ్ వలన టెండర్ నిలిచిపోయిందని, ఎన్నికల తర్వాత టెండర్ వేసి పనులను త్వరగా ప్రారంభించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని వారు తెలిపారు.

# రైతులకు మద్దతు ధర కల్పించడంలో విఫలమైన రైస్ మిల్లర్స్

### నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం

### విపరీతమైన కాలుష్యాన్ని వెదజల్లుతున్న రైస్ మిల్లులు





**వేములపల్లి (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 19 :** నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ పరిధిలోని రైస్ మిల్లుల యాజమాన్యం ఆరుగాలం పండించిన రైతులకు మద్దతు ధర కల్పించడంలో విఫులమైతున్నారని యువజన కాంగ్రెస్ మండల నాయకులు పెద్దమామ్ చంటి అన్నారు. గత ఏడాది కాలంగా వర్షాలు లేక అనావృష్టితో బాధపడుతున్న రైతన్నలు ఏదో ఒక రకంగా కష్టపడి పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుండా శెట్టిపాలెం పరిధిలోని రైస్ మిల్లుల యాజమాన్యులు కుమ్మక్కై దాన్యంలో తాలు ఉందని మరియు పచ్చ గింజ అధికంగా ఉందని వివిధ కారణాలతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆరోపించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మద్దతు ధర కల్పించాలని ఆయన రైస్ మిల్లుల యాజమాన్యులను కోరడం జరిగిందని దీని బేకాతలు చేస్తూ మరి కొంత మంది రైస్ మిల్లుల యజమానులు రైతులను అదేవిధంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. అదే కాకుండా శెట్టిపాలెం గ్రామానికి అతి చేరువలో ఉన్నటువంటి ఆదిత్య మరి దాని పక్కనే ఉన్నటువంటి రైస్ మిల్లులు అధిక పొల్యూషన్ ని విడుదల చేస్తున్నాయని దీనితో శెట్టిపాల గ్రామ ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారని వాపోయారు దీనిని ప్రభుత్వ అధికారులు సీరియస్ గా తీసుకొని పొల్యూషన్ వెదజల్లటువంటి రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే గారు షాదిఖానా ప్రారంభించండి : షేక్ జహంగీర్



**వనపర్తి వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రం శివారులో రాజ పేటకు వెళ్లే మార్గంలో 2.8 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన షాదీ ఖానాను వెంట నే ప్రారంభించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డికి ముస్లిం నాయకుడు షేక్ జహంగీర్ విజ్ఞప్తి చేశా రు. పేద ముస్లిం లు షాది ఖానాలో పెళ్లిళ్లు చేసేందుకు అనువుగా నిర్మించిన నూతన భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించారని కేవలం ఎమ్మెల్యే మెగా రెడ్డి సమయం తీసుకుని ప్రారంభిస్తే పెళ్లిళ్లు చేసే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇకనైనా షాది ఖానా విషయంలో పట్టింపులకు పోకుండా రాజకీయాలకు అతీతంగా పేద ముస్లిం లకు పెళ్లిళ్లు చేసే అవకాశం కల్పించేందుకు ఎమ్మెల్యే వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

## బోయిన్ చెరువును సందర్శించిన కాంగ్రెస్ నాయకులు ఎందుకు చర్యలు చేపట్టలేదు

ప్రభుత్వ స్థలంలో ఇది ప్రభుత్వ స్థలం అని బోర్డు పెట్టవచ్చు కదా ఎందుకు పెట్టలేదు..





**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో బోయిన్ చెరువు సుందరీ కరణ, ఆధునీకరణ చేస్తామని, కబ్జాకు గురికాకుండా చూస్తామని గత పాలకులు ప్రజలకు హామీ ఇచ్చారు, కానీ చెరువు చుట్టుపక్కల కబ్జాకు గురై మురికి నీళ్లతో చెరువు మురికిచెరువుగా మారిందని, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కన్నె ప్రకాష్ అన్నారు. మంగళవారం ఆయన బోయిన చెరువు చుట్టుపక్కల కబ్జాకు గురైన ప్రాంతాన్ని, అదేవిధంగా చెరువులోకి వచ్చే మురికి నీళ్లను ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... చెరువును సుందరీకరణ చేస్తామని మూరుగునీళ్లు చెరువు లోపలికి రాకుండా ప్రత్యామ్నాయ మార్గంలో మురుకునీరుని పంపిస్తామని గత పాలకులు ప్రజాప్రతినిధులు ప్రజలకు హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు అది కబ్జాకు గురై మురుగునీళ్ళతో నిలయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం, డివిజన్ లో నివసించే కాంగ్రెస్ నాయకులు నిద్రపోతున్నార అని, బోయిన్ పల్లి లోని చెరువును సందర్శించి పలు విషయాలను వెల్లడించారని, ముఖ్యంగా గత పాలకులే చెరువు కబ్జాకు గురి చేసుకున్నారని అమ్ముకున్నారని, భూ వ్యాపారం నిర్వహించారని దాని పేరు మీద నిధులు స్వాహా చేశారని వివరించారు. తాము ఆందోళన చేపట్టినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేవలము మేడ్చల్ మల్కాజిగిరి ప్రాంతంలోనే కాంగ్రెస్ నాయకులు న్యాయపోరాటాలు చేస్తున్నారని, కూకట్ పల్లి నియోజకవర్గంలో నిద్రపోతున్నారని విమర్శించారు. ఈ చెరువును కూడా కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి పోరాటాలతో పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

నేటి ఫోకస్ న్యూస్
బుధవారం 20, మార్చి 2024

## మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తాం
## తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 19:** వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పట్టణ కేంద్రంలో నివసిస్తున్న ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు మంగళవారం తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ యందు వాటర్ స్టోరేజ్ లేనందున మిషన్ భగీరథ వాటర్ తొర్రూర్ పట్టణానికి ఇవ్వలేకపోతున్నామని ప్రజలకు తెలియజేశారు. మాదిరిపురం ఫిల్టర్ బెడ్ అధికారులు తగు సూచనల మేరకు పట్టణంలో గల మంచినీటి బావిని,చెరువు బావిని శుభ్రపరచి రిపేరు చేయించి తొర్రూర్ పట్టణ ప్రజలకు మంచినీటిని అందించేలా

చూడవలసిందిగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించినట్లు తెలిపారు. అట్టి ఆదేశాల మేరకు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఈ రెండు బావిలను శుభ్రం చేసి, మరమ్మతులు చేయించి ఈ నీటిని వాటర్ టెస్ట్ కు గాను, మాదిరిపురం ఫిల్టర్ బెడ్ ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. అక్కడి అధికారులు వాటర్ టెస్టింగ్ చేసిన రిపోర్టు ఆధారంగా ఈ రెండు బావిలలో వాటర్ ను కాచి చల్లార్చిన తర్వాతనే తాగాలని సూచించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరూ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, వాటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మండలంలో పోషకాహారంపై అవగాహన, ప్రీస్కూల్ శిక్షణ



**నేటి ఫోకస్ న్యూస్ మార్చి19 పెద్దవంగర:** మండలంలోని వద్దెకొత్తపల్లి గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో మంగళ వారం వద్దేకొత్తపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించగా కార్యక్రమంలో ప్రీస్కూల్ యాక్టివిటీస్ తో పాటు పోషకాహారంపైన పూర్తిగా అక్కడి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత తెలియజేసింది.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పోషకాహారం పాత్ర చిన్నపిల్లల్లో చాలా ముఖ్యమైనదని, పోషకా ఆహారము లోపంతో బాధపడుతున్న బాల బాలికలకు,గర్భిణీ మహిళలకు,బాలింతలకు, గుర్తించి వారికి సరైన సమయంలో పోషకాహారాన్ని అందించాలని,అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సరైన పోషక విలువలున్న ఆహారము అంతేకాకుండా సరైన జ్ఞానము కలిగించాలని ప్రీస్కూల్ యాక్టివిటీ ద్వారా మరింత అవగాహన కల్పించడం జరుగుతుందని కవిత అక్కడ తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపిఓ హైమావతి హాజరు కాగా వద్దేకొత్తపెల్లి హెల్త్ సబ్ సెంటర్ డాక్టర్ రాజ్ కుమార్,గ్రామపంచాయతీ కార్యదర్శి మురళి,పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ అశోక్ ,ఏఎన్ఎం ,గ్రామంలోని ప్రజలు, ప్రీస్కూల్ పిల్లలు గర్భవతులు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు సుకన్య అరుణ ,మంజుల ,రేణుక , సునీత, అండాలు, సరళ, నీలవేణి ఝాన్సీ , స్వరూప,ఆశా కార్యకర్తలు, ఐకెపి సభ్యులు, అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నా చిరకాల కోరిక యుగపురుషుడు విశ్వవిఖ్యాత ప్రపంచం మెచ్చిన నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడం

### చిలుకానగర్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్

**నేటి ఫోకస్ న్యూస్, చిలకనగర్:** భారతదేశాన్ని పరమవైభవ స్థితిలో ఉంచుకోవడం కోసం నిరంతరం శ్రమించే భరతమాత ముద్దుబిడ్డ భారతీయులమని గర్వంగా గర్జించేలా చేసిన యోధుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడం నా పూర్వజన్మ సుకృతం ఈ అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని గోనె శ్రీకాంత్ ముదిరాజ్ తెలిపారు



## తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక సమస్త చైర్మన్‌గా తూర్పు నిర్మల జగ్గారెడ్డి సన్మాన కార్యక్రమం





**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సమస్త చైర్మన్ గా తూర్పు నిర్మల జగ్గారెడ్డి మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగ సదాశివపేట పట్టణ మరియు మండల ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఓ ఫంక్షన్ హాల్ లో తూర్పు నిర్మల జగ్గారెడ్డి కి సన్మానం చేయడం జరిగింది సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ రాబోయే ఎన్నికల్లో మరింతగా కృషి పడి దేశంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలందరూ పట్టుదలతో కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మండలాధ్యక్షుడు సిద్ధన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఉప సర్పంచ్ లు కార్యకర్తలు చిరు, రామ్ రెడ్డి, సిద్ధన్న, సత్యన్నా, తాహెర్, అనిల్ గౌడ్, సంతోష్, సిద్దేశ్వర్,మనీ, లాజరు, దిలీపు, నితిను తదితరులు పాల్గొన్నారు

## సాహితీవేత్త వైద్యంకు ప్రతిభా పురస్కారం ఇవ్వడం పట్ల హర్షం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ సాహితీవేత్త వైద్యం వేంకటేశ్వరాచార్యులకు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారం ప్రకటించడం పట్ల సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియల్లో రచనలు చేసిన ఆయన 125కు పైగా గ్రంథాలను వెలువరించారు. సంస్థానా ల ఖిల్లా అయిన పాలమూరు జిల్లాలోని వనపర్తి,గద్వాల, ఆత్మకూరు, గోపాలపేట మున్నగు సంస్థానాల సాహిత్యంపై ఆయన విశేషమైన కృషిచేశారని శంకర్ గౌడ్ తెలిపారు. దాదాపు ఆరు దశాబ్దాలుగా వేంకటేశ్వరాచార్యులు చేస్తున్న సాహితీ సేవకు గాను ప్రతిభా పురస్కారం ప్రకటించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఆచార్యులకు అవార్డు లభించడం పట్ల సాహితీవేత్తలు కందూరు నారాయణ రెడ్డి, కొత్తకాపు నారాయణ రెడ్డి, బైరోజు చంద్ర శేఖర్,డా.తూర్పుంటి నరేశ్ కుమార్, డా.బి.శ్యాం నందర్ , బండారు శ్రీనివాస్,విజయ్,యం.సుజాతమ్మ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటి అద్దె అలవెన్సు విషయంలో ప్రభుత్వం యాజమాన్యం తప్పుడు ప్రకటన
## ఖండించిన ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పద్మాకర్

**హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్::** టి ఎస్ ఆర్ టి సి యాజమాన్యం 19 మార్చ్ 2024న ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేస్తూ ఇంటి అద్దె అలవెన్స్ విషయంలో శుద్ధ తప్పుదారి పట్టిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 శాతం ఫిట్మెంట్ ప్రకటించినప్పుడు 2020లో 53 జీవో నెంబర్ ను తీసుకువచ్చి వారి ఇంటి అద్దె అలవెన్సును తగ్గించిన విషయం తెలిసినదే.

ఈ జీవోను ఆర్టీసీ కార్మికులకు వర్తింపజేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30% శాతం ప్రకటించినప్పుడు 2017 కు సంబంధించిన వేతన సవరణను ఆర్టీసీ కార్మికులకు మార్చ్ 2024లో 21 శాతం మాత్రమే ఫిట్మెంటు ప్రకటించిన విషయం తెలిసినదే.

ఈ విషయాన్ని మరుగున పరుస్తూ ఆర్టీసీ యాజమాన్యం తప్పుడు ప్రకటనలతో అటు రాష్ట్ర ప్రజలను ఇటు ఆర్టీసీ కార్మికులను మోసం చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30% శాతం ఫిట్మెంట్ ఇచ్చినప్పుడు ఆర్టీసీ కార్మికులు కూడా 30% శాతం ఫిట్మెంట్ ఇవ్వవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. ఇంటి అద్దె అలవెన్సు విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు తగ్గించిన 53 నెంబర్ జీవోను ఆర్టీసీ కార్మికులకు వర్తింపజేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన 30% శాతం ఫిట్మెన్సు అదే ఆర్టిసి ఉద్యోగులు కూడా ప్రకటించి ఉండాల్సిందని తెలియజేశారు.

ఇకనైనా ఆర్టీసీ యాజమాన్యం వాస్తవాలను ప్రజలకు కార్మికులకు తెలియజేయాలని ఈ తప్పుడు ప్రకటనలను పూర్తిగా ఖండిస్తున్నామని యూనియన్ రాష్ట్ర నేత పద్మాకర్ తెలిపారు.